


## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు
# మనమంతా కలిసి కట్టుగా పని చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సహా పలు సంక్షేమ పథకాల అమలు
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజల సూచనలతో మెరుగైన పాలన
- ట్రాఫిక్ నియమాల పాటించడంతో ప్రమాదాల నివారణ, గోల్డెన్ అవర్ సహాయానికి ప్రోత్సాహకం

2





# పకడ్బందీగా ప్రజా పాలన
# ప్రగతి ప్రణాళిక అమలు

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక మండల సభ ఇల్లంతకుంటలో నిర్వహణ
- అంగన్వాడీలకు ఆక్వా గార్డ్ యంత్రాల పంపిణీదివ్యాంగుడికి వీల్ చైర్ అందజేత
- ఆకట్టుకున్న వివిధ ప్రభుత్వశకల స్టాళ్లు

**ఇల్లంతకుంట, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా *ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక* కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక* 99 రోజుల కార్యాచరణలో భాగంగారాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో గురువారం మండల సభ నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు, మహిళా సంఘాల బాధ్యులు, రైతులు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గీతంతో ప్రారంభించారు.

అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశం వినిపించారు. *అరైవ్.. అలైవ్* కింద ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు భద్రత నియమాలు వివరించారు. పలు అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వాగార్డ్ నీటి శుద్ధి యంత్రాలు పంపిణీ చేశారు. దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేశారు

**11,756 మందికి ఇందిరమ్మ చీరలు.**

రైతు భరోసా లబ్ధిదారులు మొత్తం 17,883 మందికి, రైతు రుణ మాఫీ 5,745 మందికి, మొత్తం 593 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 185 మంది ఇండ్లు పూర్తి అయ్యాయని, 408 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని ఎంపీడీఓ శశికళ తెలిపారు.

2



### 40 ఏళ్లుగా గుడిసెల జీవితం
# నీళ్ల కోసం నిత్య పోరాటం

- రెండు నల్లలతో 60 కుటుంబాల దుస్థితి
- జంతువులు తాగే నీటినే వినియోగిస్తున్న కాలనీవాసులు
- ఓట్లకే గుర్తింపు మనుషులమని చూడండి అంటూ వేడుకోలు

**జమ్మికుంట, ఏప్రిల్16 (ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని రామన్నపల్లి వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కన గుడిసెలు వేసుకొని జీవిస్తున్న కాలనీవాసులు త్రాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

10

## పేదల సంక్షేమమే లక్ష్యం

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



### రోడ్డు ప్రమాదాల నియంత్రణకు
## మనమంతా కలిసి కట్టుగా పని చేయాలి

**పెద్దపల్లి, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి;**
గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎంబీ గార్డెన్స్ లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* పాల్గొన్నారు.ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,* తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన పేరిట పాలన కొనసాగుతుందని, ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పింఛన్లు, గృహ జ్యోతి, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి పేరిట వడ్డీ లేని రుణాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజల నుండి సూచనలు స్వీకరించి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.మున్సిపల్ వార్డుల్లో ప్రజలకు ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయని పేర్కొన్న కలెక్టర్, తీవ్రవాద దాడులు లేదా ఘోర రోగాల కంటే రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగా ఉండటం ఆందోళనకరమని అన్నారు. ప్రమాదాల నియంత్రణకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం "ఏరైవ్‌ఎలైవ్" కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ, ఓవర్ స్పీడింగ్ తగ్గించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వంటి ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌లోపు బాధితులను ఆసుపత్రికి తరలిస్తే రహా వీర్ పథకం కింద రూ.25,000 ప్రోత్సాహకం అందిస్తామని, అలాగే బాధితులకు సమీప ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీ టాపర్.ఉయ్యాల అర్చనను . సన్మానించిన ప్రిన్సిపాల్

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)**
కాల్వశ్రీరాంపూర్ మండలంలోని .మీర్జంపేట గ్రామ సర్పంచ్ .పోసాల శైలజ సదానందంలో కూతురు పోచాల అర్చన. హన్మకొండలోని ఇన్ ఫైర్ కళాశాలలో చదువుతూ ఇటీవల నిర్వహించిన ఇంటర్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి కాలేజీ టాపర్గా నిలిచారు. అర్చనను కళాశాల ప్రిన్సిపాల్ భగత్ గౌడ్ .తదితరులతో కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి .ఉయ్యాల రాజ సాబు. బండ మల్లారెడ్డి. పుల్లూరి సాగర్. పచ్చిక శివారెడ్డి.ఉయ్యాల సుమన్. శ్రీధర్ .తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు

**(మొదటి పేజీ తరువాయి)**
మహాలక్ష్మి కింద 8,985 మందికి రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ̄9,572 కుటుంబాలకు అందుతుం దని, 77 మందికి సన్నర కం వరి బోనస్ అందిందని వివరించారు. చేయూత పెన్షన్స్ ̄7,915 మందికి అందుతుందని, మండలంలో నూతనంగా 1,974 మందికి తెల్ల రేషన్ కార్డులు పొందారని తెలిపారు. 771 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పంపిణీ చేశామని వెల్లడించారు. ఇందిరమ్మ మహిళా శక్తి కింద 508 మందికి బ్యాంక్ లింకేజీ రుణాలు, ఇందిరమ్మ చీరలు 11,756 మందికి చీరలు పంపిణీ చేశామని ఎంపీడీఓ శశికళ వెల్లడించారు.

**ఇందిరమ్మ ఇండ్ల పూర్తిలో రాష్ట్రంలో జిల్లా ఫస్ట్***

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లా మొత్తంలో నూతన రేషన్ కార్డులు 23,131 మంజూరు చేశామని, రూ. 500లకే ఇప్పటిదాకా 3,91,247 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని వెల్లడించారు. జిల్లాలో ఇప్పటిదాకా 1,648 ఇండ్లు పూర్తి అయ్యాయని, రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయిన జాబితాలో జిల్లా మొదటి స్థానంలో ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అలాగే 1,25,855 మందికి రైతు భరోసా అందిందని, 46,492 మందికి



రుణమాఫీ అయిందని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక* కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన ̄12వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, భవిష్యత్ ప్రణాళికలు రచించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని, ప్రతి వాహనదారుడు ఇంటి నుంచి వెళ్లింది మొదలు ఇంటికి వచ్చే వరకూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని పిలుపు నిచ్చారు. ఇప్పటికే జిల్లాలో పారిశుధ్య పనులు చేయించామని వెల్లడించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు.. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా జిల్లాకు వచ్చిన మొబైల్ ఎక్స్ రే యంత్రం ప్రారంభించామని, 42 గ్రామాల్లో పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎప్పుడైనా యుద్ధాలు, రోగాలతో ఎక్కువ మంది చనిపోతారని అందరూ భావిస్తారని, కానీ గత ఏడాది దేశంలో గత ఏడాది 4,70,000 ప్రమాదాలు జరిగాయని, 1,70,000 మంది మృతి చెందారని గుర్తు చేశారు. ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని, కార్లలో తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్నారని వెల్లడించారు.

**గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీ పక్కాగా అమలు చేయాలి**

నో హెల్మెట్.. నో ఎంట్రీ కార్యక్రమాన్ని గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. అందరి రక్షణ కోసం ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం అవుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు తమ తండ్రికి హెల్మెట్ ఉపయోగం చెప్పాలని పేర్కొన్నారు. మండలానికి కేటాయించిన వీఓఏ భవనాలు జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రభుత్వ స్కూల్స్ విద్యార్థులకు త్వరలో బ్రేక్ ఫాస్ట్, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, దివ్యాంగులకు వాహనాలు పంపిణీ చేయనున్నామని తెలిపారు. ఇందిరా కుటుంబ జీవిత బీమా అమలు చేయనున్నదని వెల్లడించారు. రైతులు వరితో పాటుగా ఆయిల్ పామ్ సాగు చేయాలని, దీంతో మంచి దిగుబడి, మద్దతు ధర వస్తున్నదని, రైతులకు సబ్సిడీ పై మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. సిద్ధిపేట జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని వివరించారు.

**పోషక పదార్థాలతో ఉపయోగాలు తెలిపే స్టాల్లు**

వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్, పురుగు మందులు పిచికారి చేసే డ్రోన్, నానో యూరియా విశేషాలు వెల్లడిస్తూ.. స్త్రీ శిశు సంక్షేమ శాఖ పోషక పదార్థాలతో ఉపయోగాలు తెలియజేస్తూ.. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వస్త్రాలు, ఆహార పదార్థాల స్టాల్లను పరిశీలించి.. పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అడిగి తెలుసుకున్నారు.వినోద్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తహసిల్దార్ సురేష్, ఎంపీడీఓ శశికళ, సర్పంచ్ రాజు పాల్గొన్నారు.

# 40 ఏళ్లుగా గుడిసెల జీవితం నీళ్ల కోసం నిత్య పోరాటం

**(మొదటి పేజీ తరువాయి)**
దాదాపు 40 ఏళ్లుగా ఇక్కడే నివాసం ఉంటూ ఓటు హక్కు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు అన్నీ ఇదే చిరునామాతో ఉన్నప్పటికీ, ప్రాథమిక సౌకర్యాలు మాత్రం అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 60 కుటుంబాలకు కేవలం రెండు నల్లలు మాత్రమే ఉండగా, ఒక్కో కుటుంబానికి ఐదు బిందెల నీరు వచ్చిన వెంటనే సరఫరా నిలిపివేస్తున్నారని తెలిపారు. దీంతో ప్రత్యామ్నాయం లేక నల్ల వాల్ నుంచి వృథాగా చేరే ట్యాంక్ నీటినే వినియోగించాల్సి వస్తోందని చెప్పారు. అదే నీటిని పశువులు, కుక్కలు తాగుతున్నప్పటికీ, తమ అవసరాలకు వినియోగించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.పిల్లలు మూడు నాలుగు



రోజులకు ఒకసారి మాత్రమే స్నానం చేస్తున్నారని, కనీస శుభ్రతకూ నీరు లేక ఇబ్బంది పడుతున్నామని వారు బాధ వ్యక్తం చేశారు.

**జంతువులు తాగే నీటినే వినియోగిస్తున్న కాలనీవాసులు**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని రామన్నపల్లి కాలనీలో త్రాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. సరైన నీటి సరఫరా లేకపోవడంతో కాలనీ వాసులు జంతువులు తాగే నీటినే వినియోగించాల్సిన దుస్థితి ఏర్పడింది. నల్ల వాల్ నుంచి వృథాగా వెళ్లే నీరు సంపు ట్యాంక్‌లో చేరుతుంది. అదే నీటిని పశువులు, కుక్కలు తాగుతున్నప్పటికీ, ప్రత్యామ్నాయం లేక తమ నిత్యావసరాలకు ఉపయోగిస్తున్నారు.శుద్ధమైన త్రాగునీరు అందకపోవడంతో ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలు కూడా రోజులు గడిచే వరకు స్నానం చేయలేని పరిస్థితి నెలకొంది.

**"ఓట్లకే గుర్తింపు... మనుషులమని చూడండి" :**

"ఎన్నికల సమయంలో మాత్రమే మా వద్దకు వచ్చి ఓట్లు అడుగుతారు... ఆ తర్వాత మా పరిస్థితిని ఎవరూ పట్టించుకోరు. మేమూ మనుషులమే... కనీస సౌకర్యాలు కల్పించండి" అంటూ రామన్నపల్లి కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. "మాకు ఓటు హక్కు, రేషన్ కార్డు, ఆధార్ అన్నీ ఉన్నా... జీవనానికి అవసరమైన నీరు మాత్రం లేదు. ఇంతకాలం ఓట్లకే ఉపయోగపడుతున్నామా? మా పరిస్థితిని ఒకసారి చూసి మనుషులుగా గుర్తించండి" అంటూ కాలనీవాసులు అధికారులను వేడుకున్నారు.. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తగినన్ని నీటి నల్లాలు ఏర్పాటు చేసి శుద్ధమైన త్రాగునీరు అందించాలని కాలనీ వాసులు వేడుకుంటున్నారు. ఈ పరిస్థితి మానవీయ కోణంలో పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

# శ్రీగాథ లో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

- లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి అందజేసిన నాయకులు
- అతి త్వరలో లక్ష మందికి కొత్త పింఛన్లు



**గంభీరావుపేట ఏప్రిల్ 17 (0ప్రజా జ్యోతి);**గంభీరావుపేట మండలం శ్రీగాథ గ్రామానికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ శ్రేణులతో కలిపి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు లబ్ధిదారులకు గురువారం రోజున ఇంటింటికి వెళ్లి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులలో కల్వకుంట్ల నర్సింగరావుకు 60000 రాజవ్వకు 23,500 గౌరనేని చంద్రకళకు ₹7, 000 జి రాజవ్వ కు 20వేల రూపాయలు మంజూరు అయినాయని పర్ష హన్మాండ్లు తెలిపారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ సీఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు ఎంతోకొంత మేలు చేకూరుస్తుంది అన్నారు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు,. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్ సౌకర్యము, రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ఈ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందన్నారు, ఎంతో కాలం ఎదురుచూస్తున్న కొత్త పెన్షన్స్ కూడా ఈ ప్రభుత్వము లక్ష మందికి ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నదని ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బందేల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్, దేవేంద్ర నరసింహులు, ప్రదీప్, పర్ష శ్రీనివాస్, తౌండ్ల స్వామి, గౌరీనేని శ్రావణ రావు , గొట్టెముకుల బాలయ్య,గౌరీనేని నరసింగరావు, కత్తుల బాబు, బందెల నరేష్, కల్వకుంట్ల నర్సింగ రావు, కల్వకుంట్ల హనుమంతరావు, వేముల రమేష్ గౌడ్, వేముల ప్రశాంత్ గౌడ్, కల్వకుంట్ల హనుమంతరావు, కల్వకుంట వెంకట రావు, భీనవేని శ్రీకాంత్ యాదవ్, గొట్టిముక్కుల భూమలింగం, పర్ష నరసింహులు తదితరు పాల్గొన్నారు.



## MP నిధులతో సనుగుల గ్రా మంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**వేములవాడ,ఏప్రిల్,16:ప్రజాజ్యోతి** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు, పార్లమెంట్ స భ్యులు బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజక వ ర్గం చందుర్తి మండలం సనుగుల గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేశారు .ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీ లింగంపల్లి శంకర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సిరికొండ శ్రీనివాస్ బిజెపి జిల్లా ఉప అధ్యక్షులు శ్రీ మారుత సత్త య్య బిజెపి చందుర్తి మండల అధ్యక్షులు శ్రీ మొకిలె విజయేంద ర్ మరియు బిజెపి జిల్లా రాష్ట్ర నాయకులు మండల పదాధికారులు బిజెపి సీనియర్ నాయకు లు మరియు శక్తి కేంద్రం ఇంచార్జి లు బూత్ అధ్యక్షులు పాల్గొన్నా రుగ్రామాల్లో రోడ్లు, తాగునీ రు, పారిశుద్ధ్యం వంటి అవసరాల ను తీర్చేందుకు ఈపనులుఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నా రు.గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం పై సంతోషం వ్యక్తం చేస్తూ, తమ గ్రామఅభివృద్ధికిఇదిమంచిముందడుగు అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం సనుగుల గ్రామ అభివృద్ధికి మరో కీలక అడుగుగా నిలిచింది.

## మజ్జిగ పంపిణి చేస్తున్న బెంద్రం.తిరుపతి రెడ్డి

**ఇల్లంతకుంట ఏప్రిల్16(ప్రజాజ్యోతి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలో బీ టీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలనికి వచ్చే వేలాది మంది ప్రజలకు ఎండ తీవ్రత నుండీ ఉపశమనం కలిగించేందుకు ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తున్న బెంద్రం. తిరుపతి రెడ్డి ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తన ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం వేసవికాలంలో మజ్జిగ పంపిణీ చేస్తున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల యువజన సంఘాల అధ్యక్షులు, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బొల్లారం.ప్రసన్న కుమార్ , బొల్లం.రాంసాగర్ , కమల్ల.ఎల్లేష్ మ్యకల.మల్లేశం దూది.వెంకట్ రెడ్డి చిత్యాల.శ్రీనివాస్ తదితరులు పాలుగోన్నారు



## సురక్షిత ప్రయాణం - సురక్షిత జీవితం

- ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి.
- ఎస్ఐ ఎం.ప్రవీణ్ కుమార్



**ధర్మారం,ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి న్యూస్):**రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించేందుకు "అరైవ్-అలైవ్"అవగాహన కార్యక్రమంలో భాగంగా ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తహసిల్దార్, ఎంపీడీఓ,ఎంఈఓ,ఎంఏఓ, వైద్య శాఖ అధికారులు, ఇతర విభాగాల అధికారులు, గ్రామ సర్పంచులు,రాజకీయ నాయకులు మరియు స్థానిక ప్రజల సమన్వయంతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఎం.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... సమావేశంలో పాల్గొన్న వారందరికీ రక్షణాత్మక డ్రైవింగ్ ,రోడ్డు భద్రత ప్రాముఖ్యత,హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం,ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం,అధిక వేగం,నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు.

## విన్నూత్న కార్యక్రమాలుకు నిలయాలు ప్రభుత్వ పాఠశాలలు

- ప్రధానోపాధ్యాయులు బి. బన్నాజి.



**వేములవాడ,ఏప్రిల్,16:ప్రజాజ్యోతి** పీఎం శ్రీ. స్పెషల్ ఎన్రోల్మెంట్ ఇంప్రూవ్ మెంట్ డ్రైవ్ 2026_27 లో భాగం గా స్థానిక పీఎం శ్రీ. జిల్లా పరిషత్ హై స్కూల్. గర్ల్స్ హై స్కూల్, వేములవాడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు ఈరోజు ఉదయం విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం డోర్ టు డోర్ సర్వే చేసి వచ్చే విద్యా సంవత్సరం లో పాఠశాల లో చేర్పించాలని ప్రచారం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బన్నాజి మాట్లాడుతూ పిఎం శ్రీ. పాఠశాల లో అనేక ప్రత్యేక వసతులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మా పాఠశాల లో డిజిటల్ తరగతులు, రోబోటిక్స్, వృత్తి విద్య (రిటైల్ & ఫైనాన్స్),కంప్యూటర్ లాబ్, అటల్ లాబ్, డైలీ న్యూస్ పేపర్, కరెంట్ అఫ్ఫైర్స్, కళలు,సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా, సెల్ఫ్ డిఫెన్స్ కరాటే, సైన్స్ ఫెయిర్,మ్యాథ్స్ ఫెయిర్, విజ్ఞాన, విహార యాత్ర లాంటి విన్నూత్న కార్యక్రమాలు ఉంటాయని, విద్యార్థులకు మిడ్ డే మీల్స్, రాగి జావా లాంటి పోషకాహారం ఉంటుందని. తెలియ చేశారు. కె.రాధిక, టి.సరిత, ఏ.సరళ,పి. సత్య నారాయణ, పి.రవీందర్ రావు, సీహెచ్. అరుంధతి, ఎన్.స్వాతి, టి.బాబురాజ్, కె.సుచరిత, ఏ. సునీత మరియు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సాధికారిక సంఘం సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడిగా నాళ్ల చారి నియామకం

**ముస్తాబాద్, ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సాధికారిక సంఘం సోషల్ మీడియా ఉపాధ్యక్షుడిగా నాళ్ల చారిని నియమించినట్లు బీసీ సాధికారిక సంఘం యూత్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ తెలిపారు.రానున్న రోజుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యత కోసం, వారి హక్కుల సాధన కోసం సోషల్ మీడియా వేదికగా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మెంగని మనోహర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఏకం చేస్తూ సమాజంలో సృజనాత్మక మార్పుకు బీసీ సాధికారిక సంఘం వేదికగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేపట్టి వివిధ జిల్లాల్లో సభలు, సమావేశాలు నిర్వహిస్తూ హక్కుల సాధన కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. బీసీ హక్కుల కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దీటి నరసింహులు, కోడే శ్రీనివాస్, అక్కపెల్లి సంతోష్, విద్యాధర్, తుమ్మనపల్లి శేఖర్, సంజీవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల దేవయ్య, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు రోజులు నరేంద్ర చారి తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## గూడెం గ్రామానికి చెందిన మహిళ మృతి

### కుటుంబానికి ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆర్థిక సహాయం

**ముస్తాబాద్, ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్ మండల కేంద్రంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒక సానుభూతి కార్యక్రమం నిర్వహించబడింది. గూడెం గ్రామానికి చెందిన రాళ్లపాట లక్ష్మీ దుబ్బాక ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారు. మృతురాలి కుమార్తె పోతిరెడ్డి పద్మ భర్త పోతిరెడ్డి దేవయ్య కి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉండటంతో, వారికి ఇల్లు గానీ భూమి గానీ లేకపోవడం గమనించి, ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిట్ల విట్టల్ ఆధ్వర్యంలో రూ. 5,000 ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాల బిక్షపతి ( సిడబ్ల్యూఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు), గీస బిక్షపతి , అవునూరి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిట్ల రాజు , బోయిన్ గంగాధర్ , దేవరాజు గోపాల్ , వెంకట్ , శ్రీనివాస్ , సుద్దాల శ్రీనివాస్ , వెంకటేష్ , బోయిన్ బిక్షపతి , , జక్కుల గిరి పాల్గొన్నారు.



## రేపాక ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నియామకం

**ఇల్లంతకుంట ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక ఉప మండల హిందూ సమ్మేళన సమితి ని ఖండ జాగరణ సమితి సభ్యులు బత్తిని ఆంజనేయులు నియమించారు అధ్యక్షులుగా బొల్లం రామ్ సాగర్,ప్రధాన కార్యదర్శిగా బోల్గాం నరసయ్య గౌడ్,కోశాధికారి వేములవాడ హరీష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బొల్లం రాంసాగర్ మాట్లాడుతూ హిందూ సమ్మేళన కార్యక్రమం ఈ నెల 26 తేదీ న ఆదివారం రోజున సాయంత్రం 5 గంటలకు ఓం ఫంక్షన్ హాల్ లో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు. .




## డ్రైవర్లకు ఉచిత నేత్ర పరీక్షలు – ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**బుగ్గారం, ఏప్రిల్ 16 ( ప్రజాజ్యోతి ):**రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా బుగ్గారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అవగాహన కార్యక్రమాల భాగంగా నాలుగో రోజు గురువారం డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా ఉచిత నేత్ర పరీక్ష శిబిరం నిర్వహించారు. మండల కేంద్రంలోని బుగ్గారం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమం డ్రైవర్ల నుంచి విశేష స్పందనను పొందింది.పోలీసు అధికారులు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల ప్రధాన కారణాలలో డ్రైవర్ల కంటి సమస్యలు కూడా ఒకటని పేర్కొన్నారు. చూపు మందగించడం, రాత్రివేళల్లో స్పష్టంగా కనిపించకపోవడం, కాంతి ప్రభావం వంటి అంశాలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా దీర్ఘకాలం వాహనాలు నడిపే డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. డ్రైవర్లు నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఆరు నెలలకు ఒకసారి నేత్ర పరీక్షలు చేయించుకోవాలని, అలసటగా అనిపించినప్పుడు వాహనం నడప కూడదని, రాత్రివేళల్లో వేగాన్ని నియంత్రిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాల్సిందిగా అవగాహన కల్పించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని, రవాణా నియమాలను తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్లలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించి శిబిరంలో పోలీసు సిబ్బంది, వైద్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఆటో యూనియన్ నూతన కార్యవర్గానికి సన్మానం

**బుగ్గారం, ఏప్రిల్ 16 ( ప్రజాజ్యోతి ):**బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ ఆటో యూనియన్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.అధ్యక్షుడు కప్పల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు మసర్థి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి పోగుల తిరుపతి, సలహాదారులు బొద్దుల శివకుమార్, కేతి రాజన్న, రైటర్ నక్క చంద్ర మొగిలి, సభ్యులు పెద్దన వేణి రెడ్డి, రాచకొండ నారాయణ లను కళ్యాణి పాఠశాల ప్రతినిధి ఎండి అబ్దుల్ రహమాన్ శాలువాలు కప్పి సత్కరించారు.నూతన కార్యవర్గం డ్రైవర్ల సంక్షేమం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో సర్పంచుల ఆగ్రహం.. సర్వసభ్య సమావేశం బహిష్కరణ

**`ఎంపీడీఓ హామీతో సజావుగా నిర్వహించిన సభ**



**జమ్మికుంట, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):**జమ్మికుంట మండలంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఉద్రిక్తతలకు వేదికైంది. మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"పై గురువారం కృషి విజ్ఞాన కేంద్రంలో ఎంపీడీఓ పద్మావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని సర్పంచులు బహిష్కరించడం కలకలం రేపింది.సమావేశానికి 20 మంది సర్పంచులకు గాను 15 మంది హాజరైనప్పటికీ, సభ నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ ప్రారంభం నుంచే సర్పంచులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులైన తమకు కనీస గౌరవం ఇవ్వలేదని మండిపడ్డారు. కూర్చునేందుకు సరైన వసతి లేకపోవడం, తాగునీటి సదుపాయం కూడా కల్పించకపోవడం వంటి అంశాలపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, సమావేశంలో చర్చించాల్సిన వివిధ ప్రభుత్వ శాఖల నివేదికల జిరాక్స్ ప్రతులు అందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. "సర్పంచులను అవమానించేందుకే ఈ సమావేశం నిర్వహించినట్టుగా ఉంది" అంటూ విమర్శలు గుప్పించిన సర్పంచులు, నిరసనగా సమావేశం మధ్యలోనే బయటకు వెళ్లిపోయారు. ఈ పరిణామం సమావేశ వాతావరణాన్ని ఒక్కసారిగా ఉద్రిక్తంగా మార్చింది. అధికారులపై నమ్మకం కోల్పోయామంటూ వారు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన ఎంపీడీవో పద్మావతి, సర్పంచులను తిరిగి సమావేశానికి రావాలని కోరుతూ నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం, అవసరమైన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎంపీడీవో హామీతో కొంతమేర శాంతించిన సర్పంచులు తిరిగి సమావేశ ప్రాంగణానికి చేరుకుని చర్చల్లో పాల్గొన్నారు. అయితే, ఈ ఘటన మండలంలో ప్రజాప్రతినిధులుఅధికారుల మధ్య సమన్వయం లోపాన్ని మరోసారి బయటపెట్టింది. భవిష్యత్తులో ఇలాంటి వివాదాలు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఎంపీడీవో పద్మావతి, వెంకటేశ్వర్లు, లింగారెడ్డి, స్వప్న సదానందం, సర్పంచులు మధుసూదన్ రెడ్డి, పర్లపెల్లి విజయ్, కప్పల పోచయ్య, కొండ అర్జున్, గాజనవేణి లక్ష్మి, పద్మ, కుమార స్వామి, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

## కోనేరుపల్లి సర్పంచ్ కి సన్మానం




**చొప్పదండి ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో విజేతగా నిలిచి అవార్డు అందుకున్న చొప్పదండి మండలం కోనేరుపల్లి గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజు ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం పలువురు సన్మానించారు. మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, మండల ప్రత్యేక అధికారి తిరుపతి రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణు గోపాల రావు, మండల రెవెన్యూ అధికారి నవీన్ కుమార్, మండల పంచాయతీ అధికారి రాజగోపాల్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరేష్ రెడ్డి తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమం

**చొప్పదండి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండలోని నోముల రాజయ్య పల్లి అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. బిడ్డల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పోషణ లోపం లేని సమాజం కోసం తల్లులు ప్రతిజ్ఞ చేశారు. పిల్లలకు వీలైనంతవరకు ఇంట్లో వాడిన పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందిస్తామని, జంక్ ఫుడ్ ప్యాకేజ్డ్ ఆహారాల వినియోగాన్ని తగ్గిస్తామని ప్రతిన బూనారు. స్థానికంగా లభించే చిరుధాన్యాలు, కూరగాయలు, పండ్లను కుటుంబ ఆహారంలో భాగం చేస్తామని పేర్కొన్నారు. పిల్లలకు సమతుల్య ఆహారం అందించి వారిని శారీరక, మానసిక ఎదుగులకు తోడ్పడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కదారి సరోజన, తల్లులు పిల్లలతో పాటు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన గణన కుల గణన చేయకుండా పునర్విభజన చేయడం సరికాదు

**బీసీ సాధికారిత రాష్ట్ర అధ్య క్షులు కొండ దేవయ్య**



**వేములవాడ,ఏప్రిల్,16:ప్రజాజ్యోతి** :చట్ట సభల్లో 33 శాతం మహిళ రిజర్వేషన్లకు,నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకం కాదు ప్రభుత్వ విధానాన్ని సరి చేయాలి బీసీ మహిళలకు చట్ట సభల్లో కల్పించే 33 శాతం రిజర్వేషన్లలో సబ్ కోట ఇవ్వకుండ,మహిళ బిల్లును ఆమోదించి రాజకీయం గా అన్యాయం చేయొద్దు బీసీ మహిళల ఆత్మ గౌరవాన్ని, హక్కులను దెబ్బ తీయకుండ మ హిళ రిజర్వేషన్లలో బీసీ మహిళ లకు సబ్ కోటా ఇవ్వాల్సిందేనేటి నుండి 18 వరకు జరుగను న్న పార్లమెంటు సమావేశాల్లో 2011 జనాభా లెక్కల ప్రకారం కొత్తగా నియోజకవర్గాల పునర్వి భజన చెపట్టుటకు అలాగే మహి ళలకు 33 శాతం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించుటకు పార్లమెం ట్ అత్యవసర సమావేశాలను ఏ ర్పాటు చేయడం జరిగిందని ఇట్టి పార్లమెంట్లో చర్చ జరిపి నియోజ కవర్గాల పునర్విభజన బిల్లును అలాగే చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించ బోతున్నందుకు బీసీ సాధికారిత సంఘం స్వాగతిస్తున్నాం కొత్తగా చేపట్టనున్న నియోజకవర్గాల పునర్విభజన, మహిళ రిజర్వేషన్ల ప్రక్రియ విధానం పారదర్శకంగా, శాస్త్రీయంగా చట్టబద్ధంగా పటిష్టవంతంగా జరుగడం లేద ని,కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేపట్టు చున్న జనగణనలో కుల గణన చేపట్టి బీసీ కుటుంబాలను లెక్కించి,బీసీ జనాభా దామాషా పద్ధతిన చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించి నియోజకవర్గాల పునర్వి భజన చేపట్టాలని కేంద్రంలో పెం డింగ్ లో ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లు లను ఆమోదిం చాలని,కేంద్రంలో బీసీ సంక్షేమం కొరకు ప్రత్యేక మం త్రిత్వ శాఖను ఏర్పాటు చేయాల ని ప్రధాని నరేంద్రమోదీతో పాటు వారి మంత్రి వర్గానికి బీసీ నేతలు కొండ దేవయ్య పటేల్, పొలాస నరేందర్ లు విజ్ఞప్తి చేశారు.

# హిందూ సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ



**బుగ్గారం ఏప్రిల్ 16( ప్రజాజ్యోతి ):**బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో గురువారం రోజు హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో హిందూ బంధువుల ఐక్యతను ప్రతిబింబించేలా కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ప్రముఖులు ఏప్రిల్ 22 బుధవారం రోజున బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ ఆలయ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న హిందూ సమ్మేళనం వివరాలను తెలియజేస్తూ రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సాధు పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ శ్రీ శ్రీ విశ్వాత్మ నందగిరి స్వామీజీ పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాట్లాడిన నిర్వాహకులు సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువల పరిరక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. హిందూ సమాజం ఒకటిగా ఉండి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు సంప్రదాయాలు, సంస్కృతిని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.పాల్గొన్న భక్తులు మరియు స్థానికులు హిందూ ఐక్యతకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఏప్రిల్ 22న జరగబోయే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సంకల్పించారు.

# పకడ్బందీగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అమలు

- **ఎంపీడీవో అనుముల రాజేందర్**
- **అంగన్వాడీలకు ఆక్వా గార్డ్ యంత్రాల పంపిణీ**
- **దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేత**



**గంభీరావుపేట, ఏప్రిల్ - 16(ప్రజా జ్యోతి);**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక* కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఎంపీడీవో రాజేందర్ తెలిపారు. *ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలోని గంభీరావుపేట మండలంలో నిర్వహించారు. గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం మండల సభ నిర్వహించగా, అధికారులందరూ హాజరయ్యారు..మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు, మహిళా సంఘాల బాధ్యులు, రైతులు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గీతంతో ప్రారంభించారు.
అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశం వినిపించారు. *అరైవ్.. అలైవ్* కింద ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు భద్రత నియమాలు వివరించారు. పలు అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వాగార్డ్ నీటి శుద్ధి యంత్రాలు పంపిణీ చేశారు. దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, పలువురు లబ్ధిదారులకు)రైతుభరోసలబ్ధిదారుల13,385,21.68.19.099 రైతుఋణమాఫీ4838, 34.97,84,448/
**,ఇందిర్మ ఇండ్లు445,22,25,00,000/-డబ్బులు మంజూరు చేసామని4) మహాలక్ష్మి ఉచిత బస్సు**

2.03,78,12.00,000/మహిళలకుమహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ (5 500/) 8327 మందికి41.63,500/రూపాయలు ఖర్చు చేశారని,5) గృహ జ్యోతి పథకం క్రింద8165 ఇండ్లు మంజూరుకు 28,44,604/
**6) సన్నకారి బియ్యానికి బోనస్285 మందికి11199,68.37,400/-**

7) చేయూత పెన్షన్స్54,18,52,416/ వృద్ధాప్య పెన్షన్స్2484 మంజూరుకు 12,01,85.856/రూపాయల ఖర్చు చేస్తున్నామని,మహిళలకుఇందిరమ్మ చీరలు15841 9 కార్యక్రమం చేశామని ,కొత్త రేషన్ కార్డులు1852 మంజూరు చేశామని,సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన *ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక* కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. *ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక* లో భాగంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, భవిష్యత్ ప్రణాళికలు రచించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని, ప్రతి వాహనదారుడు ఇంటి నుంచి వెళ్లింది మొదలు ఇంటికి వచ్చే వరకూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని పిలుపు నిచ్చారు. ఎప్పుడైనా యుద్ధాలు, రోగాలతో ఎక్కువ మంది చనిపోతారని అందరూ భావిస్తారని, కానీ గత ఏడాది దేశంలో గత ఏడాది 4,70,000 ప్రమాదాలు జరిగాయని, 1,70,000 మంది మృతి చెందారని గుర్తు చేశారు. ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని, కార్లలో తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మారుతి రెడ్డి, మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ హనుమంతు నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమిరిశెట్టి విజయ, ఎస్సై పి. అనిల్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అభినయ్, సిహెచ్ఓ రమేష్, ఎంపీ ఓ సుధాకర్, మండల వ్యవసాయ అధికారి ఎండి సలావుద్దీన్, మండల విద్యాధికారి చంటి గంగారం, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నాగపురి బాలరాజ్ గౌడ్, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ, తో పాటు పలువురు సర్పంచులు , వివిధ గ్రామాల చెందిన వార్డు సభ్యులు, మహిళా సంఘ సభ్యులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



## జనగర్జనను జయప్రదం చేయాలి

**మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్**

**రాయికల్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 20న నిర్వహించే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జగిత్యాల జనగర్జనను జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్ అన్నారు.గురువారం రాయికల్ పట్టణంలోని వర్తక సంఘంలో బిఆర్ఎస్ ముఖ్య నేతలు,జీవన్ రెడ్డి అభిమానులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని దిశా నిర్దేశం చేశారు. లక్ష మందితో జరగబోయే ఈ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో పార్టీని జగిత్యాల నుండే జైత్రయాత్రను ప్రారంభించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. నాయకులు ఎలిగేటి అనిల్,తురగ శ్రీధర్ రెడ్డి, మ్యాకల రమేష్,కొయ్యేడి మహిపాల్,రాకేష్ నాయక్, మారంపల్లి సాయికుమార్, మహేందర్,దాసరి గంగాధర్,ఏనుగందుల లింగం గౌడ్,బత్తిని భూమయ్య,షాకీర్,మొభిన్,శ్రీకాంత్,దిలీప్,కడకుంట్ల నరేష్, బొంగుని భూమా గౌడ్,కట్ల నర్సయ్య, రామచంద్రం,విక్రమ్,వంశీ,తిరుపతి,రమేష్,నరేష్, షంషిర్,నవీన్,భూమయ్య,గణేష్,రమణ,రాజారెడ్డి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజాపాలన లక్ష్యం

**కథలాపూర్, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):** ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజాపాలన లక్ష్యం అని అధికారులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సార్ఆర్ ఫంక్షన్ హాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు సంబంధించిన మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు, గ్రామ స్థాయి సిబ్బంది, ప్రజాప్రతినిధులు హాజరై అభివృద్ధి పనుల పురోగతిపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ముఖ్యంగా ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ స్థాయి సమస్యలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతి వంటి అంశాలను సమీక్షించారు. పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఆర్డీఓ పిడి మదన్మోహన్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు పథకాల గురించి తెలియజేయాలని సూచించారు. సమావేశంలో పలు శాఖల అధికారులు తమ తమ విభాగాల పురోగతిని వివరించి, ఎదురవుతున్న సమస్యలను ప్రస్తావించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తామని అధికారులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్, ఎమ్మార్వో రమేష్ గౌడ్, ఎస్సై రవికిరణ్, వైద్యాధికారులు సింధూజ, రచన, ఎం.ఈ.ఓ శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, ఆశాలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై శిక్షణ

**కొడిమ్యాల, ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ అధ్యక్షతన గ్రామ సంఘాల విఓఏలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై ఏపియం మల్లేశం సిబ్బందితో కలిసి శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంక్ లింకేజీ ద్వారా తీసుకున్న రుణాలతో చేపట్టిన వ్యాపారాలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.ఈ రిజిస్ట్రేషన్ ద్వారా బ్యాంకుల నుంచి అధిక రుణ సదుపాయం పొందవచ్చని తెలిపారు.కార్యక్రమంలో సీసీలు వీరకుమార్,మరియ,కమలాకుమారి,స్వరూప,మంగ,ఈడి సిఆర్పీ లత,అకౌంటెంట్ సుకన్య, ఆపరేటర్ మాధవి, విఓఏలు పాల్గొన్నారు.




## శాఖల సమన్వయంతో ప్రగతి వేగవంతం

- **కొడిమ్యాలలో 99రోజుల ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం**
- **ప్రకృతి వ్యవసాయం, మహిళా భద్రతపై దృష్టి**
- **ఎంపీడీఓ స్వరూప**

**కొడిమ్యాల,ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని అక్షయ గార్డెన్‌లో గురువారం మండల సభ నిర్వహించారు. ఎంపీడీఓ స్వరూప ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ స్వరూప మాట్లాడుతూ ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకత, నాణ్యత పాటించాలని, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.పోలీసులు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు, బాలికల భద్రతకు షీ టీం లు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని, ఈవ్‌టీజింగ్, వేధింపులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని, సమస్యలు ఎదురైతే షీ టీంను సంప్రదించాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందే సేవలను మరింత మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. శాఖల మధ్య సమన్వయం పెంచి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంకల్పించినట్లు వెల్లడించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి సత్యం, మండల స్పెషల్ ఆఫీసర్ లత, వివిధ శాఖల మండల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం

**ఎండపల్లి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి:**ఎండపల్లి మండలంలోని గుల్ల కోట కోడిపుంజులపల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పుష్పలత ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. 6 నెలల వయసు లోపు చిన్నారులకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలనీ, 6 నెలల వయసు దాటిన వారికి అదనపు ఆహారం, అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం ఇవ్వాల్సి ఉంటుందని అంగన్వాడీ టీచర్లు,సూచించారు ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, తల్లులు,పిల్లలు అంగన్వాడి కేంద్రానికి విచ్చేసి,కేంద్రంలో లభించే తగు పోషకాహారం తీసుకోవాలని కోరారు,మునిందర్, సువర్ణ, పుష్పలత, జ్యోతిఅరుణ ,గర్భిణీ స్త్రీలు,తల్లులు,పాల్గొన్నారు



## క్షేమంగా గమ్యస్థానానికి చేరండి

- **రోడ్డు భద్రతలపై అవగాహన**
- **ఎస్సై సుధీ ర్రావు**

**రాయికల్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)**ప్రజలు, ఆటో డ్రైవర్లు ప్రయాణాల సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి క్షేమంగా గమ్యస్థానానికి చేరాలని ఎస్సై సుధీర్ రావు అన్నారు. గురువారం రాయికల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో యువత,ఆటో డ్రైవర్, ప్రజాప్రతినిధులకు "అరైవ్ ఎ లైవ్" రోడ్డు ప్రయాణ భద్రత పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్,వాహనాల చోదకులకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు వినియోగించాలని సూచించారు.పరిమితికి మించి ఓవర్ లోడు ప్రయాణం చేయకూడదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్,తాహసిల్దార్ నాగార్జున,ఎంపీడీవో చిరంజీవి,కౌన్సిలర్ రాకేష్,నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి,మచ్చ శేఖర్,బాపురపు రాజీవ్,సాయి,ఏఎస్ఐ సైఫోద్దీన్,పోలీస్ సిబ్బంది,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అయిలాపూర్ గ్రామంలో ఉద్రిక్తత

- **ప్రార్థనల సమయంలో అడ్డంకి**
- **16 మందిపై కేసు నమోదు**

**కోరుట్ల,ఏప్రిల్ 16 ప్రజాజ్యోతి:**అయిలాపూర్ గ్రామంలో జరిగిన సంఘటన స్థానికంగా ఉద్రిక్తతకు దారి తీసింది. గ్రామానికి చెందిన కోట పోచయ్య (60), పోచమ్మల కులానికి చెందిన వ్యక్తి, సుమారు 20 సంవత్సరాల క్రితం హిందూ మతం నుండి క్రిస్టియన్ మతంలోకి మారినట్లు సమాచారం. ఈరోజు ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి పాస్టర్ సమక్షంలో ప్రార్థనలు నిర్వహిస్తుండగా, కొంతమంది బీజేపీ కార్యకర్తలు అక్రమంగా ఇంటిలోకి ప్రవేశించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వారు ప్రార్థనలు ఆపాలని చెప్పి కార్యక్రమాన్ని అడ్డుకున్నట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు.కోట పోచయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు, పోలీసులు వెంటనే స్పందించి, ఇంటికి వచ్చి అడ్డంకి కలిగించిన 16 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు కోరుట్ల ఎస్ఐ చిరంజీవి తెలిపారు

# మండల అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

- **స్పెషల్ ఆఫీసర్ సుజాత**
- **మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్దాం**
- **ఎంపీడీవో అనుమల్ల వాసవి**
- **తహసీల్దార్ భూమేశ్వర్.**




**బుగ్గారం ఏప్రిల్ 16 ( ప్రజాజ్యోతి )** : బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ ముత్యాల పోచమ్మ - నల్ల పోచమ్మ ఆలయ ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించిన మండల స్థాయి "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక, 99 రోజుల ఆక్షన్ ప్లాన్" సమావేశం ఘనంగా, విజయవంతంగా జరిగింది. ఈ సమావేశం ఇంచార్జ్ ఎంపీడీవో అనుమల్ల వాసవి అధ్యక్షతన జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని 10 గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో దీపారాధన నిర్వహించి తెలంగాణ గీతం ఆలపించడం జరిగింది. అనంతరం మండలంలోని గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా పాలన కార్యక్రమాలపై రూపొందించిన వీడియోలు, ఫోటోలను డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రదర్శించడం సభకు హాజరైన వారిని ఆకట్టుకుంది. గ్రామాల వారీగా చేపట్టిన పనులు, లబ్ధిదారులకు అందిన ప్రయోజనాలు స్పష్టంగా చూపించడం ద్వారా కార్యక్రమం ప్రభావవంతంగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిణి, మండల స్పెషల్ ఆఫీసర్ సుజాత ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. బుగ్గారం మండలం నూతనంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో ప్రతి అధికారి, ప్రజాప్రతినిధి, గ్రామస్థుడు బాధ్యతగా వ్యవహరించి మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్ల పథకం వంటి కార్యక్రమాలు నిజంగా అర్హులైన పేదలకు చేరేలా పారదర్శకంగా అమలు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా మండలంలోని అన్ని 10 గ్రామాల సర్పంచ్లు 100 శాతం హాజరై వేదికపై పాల్గొనడం ప్రత్యేకంగా నిలిచింది. ఒక్కో గ్రామ సర్పంచ్ తమ గ్రామాల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ఇప్పటివరకు జరిగిన పనులను వివరించారు. ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు చేరవేసిన విధానాన్ని వివరించడంతో పాటు మరింత అభివృద్ధి కోసం సూచనలు చేశారు.విద్య, వ్యవసాయం, విద్యుత్, వైద్యం, ఐసీడీఎస్, గ్రామీణాభివృద్ధి వంటి విభాగాలకు చెందిన అధికారులు తమ శాఖల పనితీరును వివరించారు. రైతులకు అందిస్తున్న సేవలు, విద్యార్థులకు అమలు చేస్తున్న పథకాలు, ఆరోగ్య సేవలు, మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాలపై వివరంగా తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి సమావేశానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు.అయితే ఈ సమావేశానికి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ, పశువైద్య శాఖ అధికారులు హాజరు కాకపోవడం పలు విమర్శలకు దారి తీసింది. ఈ శాఖలు ప్రజలకు తగిన సేవలు అందించడం లేదని ఆరోపణలు వినిపించాయి. ముఖ్యంగా రైతులు పశువైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని, ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణ లోపం వల్ల సమస్యలు పెరుగుతున్నాయని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. మొత్తంగా, మండల అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేసిన ఈ సమావేశం బుగ్గారం మండల అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచింది.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై సమీక్ష సమావేశం

**కొన్ని శాఖల అధికారుల తీరుపై పలువురు సర్పంచుల లలఆవేదన,**



**ఎండపల్లి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి**

ప్రజాపాలన 0ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లిలో ఎస్సార్ కళ్యాణమండపంలో గురువారం ప్రజా పాలన,ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల అభివృద్ధి అధికారి దొండ కృపాకర్ అధ్యక్షతన మండల స్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా ప్రత్యేక అధికారి డీ ఎఫ్ఓ రవి ప్రసాద్ హాజరైన ఈ సమావేశంలో ప్రధాన సంక్షేమ పథకాలపై వివిధ శాఖల సమగ్ర సమాచారాన్ని అధికారులు చదివి వినిపించారు, కాగా ప్రజా పాలన ప్రగతి నివేదికలో కొంతమంది సర్పంచులు ముఖ్యంగా కొన్ని శాఖల ఉద్యోగులు పనుల్లో జాప్యం పై విద్యుత్, రెవెన్యూ సిబ్బందిపై తమ ఆవేదన వ్యక్తం చేస్తూ, కొన్ని గ్రామాల్లో కోతుల బెడద నుండి కలిగే నష్టాలను, అధికారుల దృష్టికి తీసుకువస్తూ, తగిన పరిష్కార మార్గాలను తెలపాలని విన్నవించారు,అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ,ప్రజా పాలనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ,సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని అధికారులను కోరారు,ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డీఎఫ్ఓ రవి ప్రసాద్ , మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, తహశీల్దార్ అనిల్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ లవకుమార్, మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ,వ్యవసాయాధికారి మహేష్,ఏపీఎం తులసి మాతా, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆండాళ్, విద్యుత్ ఏఈ సమ్మయ్య , గృహ నిర్మాణ శాఖ ఏఈ గౌతమి ,మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ టీచర్లు ,ఆశా వర్కర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.






## ఆటో డ్రైవర్లకు ఉచిత నేత్ర వైద్య శిబిరం

**మేడిపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని మేడిపల్లి ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పిఎన్ఆర్ గార్డెన్ ప్రాంగణంలో ఏర్పాటు చేయగా, మండలంలోని పలువురు ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శిబిరంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ వరప్రసాద్ పాల్గొని ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. చూపు లోపాలు, కంటి ఒత్తిడి, దృష్టి సమస్యలు వంటి అంశాలపై ప్రత్యేకంగా పరిశీలించి అవసరమైన మందులు, సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, వాహనాలు నడిపే డ్రైవర్లకు చూపు సరిగా ఉండడం అత్యంత కీలకమని, కంటి సమస్యలు ఉంటే రోడ్డు ప్రమాదాలకు అవకాశం పెరుగుతుందని అన్నారు. అందుకే డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## చెట్లు నరికిన ఘటనపై చర్య

**కొడిమ్యాల,ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి):**మండలం తిప్పాయపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా చెట్లు నరికిన ఘటనపై అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఇటీవల గ్రామంలో చెట్లను నరికివేయడంతో గ్రామానికి చెందిన యువకులు జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన అధికారులు, సర్పంచ్ ల్యాగల రాజేశం అనుమతులు లేకుండా చెట్లను నరికివేయించాడని గుర్తించారు. దీంతో ఆయనపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.మొయినుద్దీన్ మాట్లాడుతూ, ప్రకృతి సంపదను సంరక్షించడం తమ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా చెట్లను నరికితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి

- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి.
- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**మేడిపల్లి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** జిల్లాలో నిర్వహించనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక మండల స్థాయి సమావేశాలను అత్యంత పకడ్బందీగా, ప్రజాపాలన ప్రతిబింబించేలా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశాలు చారిత్రాత్మకంగా నిలిచేలా సమర్థవంతంగా నిర్వహించి, రాష్ట్రంలో జగిత్యాల జిల్లాను అగ్రగామిగా నిలపాలని సూచించారు. మండల స్థాయిలో జరిగే సమావేశాల నేపథ్యంలో గురువారం మేడిపెల్లి మండలంలోని పి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

మండలాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. విద్య, వైద్యం, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, రైతు సంక్షేమం వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. జగిత్యాల జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలబెట్టే విధంగా సమావేశాలను నిర్వహించాలని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, మేడిపెల్లి మండలం స్పెషల్ ఆఫీసర్ సురేంద్ర కుమార్, తహసీల్దార్ మునిందర్, ఎంపీడీవో గంగాధర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో
# మైనారిటీ లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు.

**వేములవాడ,ఏప్రిల్,16:ప్రజాజ్యోతి** :పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా పురపాలక సంఘ కార్యాలయం వేములవాడ వారి ఆధ్వర్యంలో తేదీ 1804 2026 శనివారం రోజు ఉదయం 11:00 గం.లకు పురపాలక సంఘ కార్యాలయం వేములవాడ యందు మై నారిటీ కార్పొరేషన్, తుర్కకష ల బ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూ లు నిర్వహించబడును. కావున ఆన్ లైన్ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మీయొక్క ఆన్లైన్ దర ఖాస్తు ఫారంతో పాటు సంబంధి త ధృవీకరణ పత్రాలు తీసుకొని పురపాలక సంఘ కార్యాలయం వేములవాడ యందు మైనారిటీ కార్పొరేషన్, తుర్కకష లబ్ధిదారు ల ఇంటర్వ్యూకి హాజరు కావాల్సిందిగా కోరడమైనది.

**దరఖస్తుదారులు వెంట తీసుకు రావలసిన ధృవీకరణ పత్రములు.***

**1 ఆన్ లైన్ దరఖాస్తు ఫారము**
**2 ఆధార్ కార్డు**
**3 కుల ధృవీకరణ పత్రము తుర్కకష సర్టిఫికేట్**
**4 ఆదాయ ధృవీకరణ పత్రము**
**5 రేషన్ కార్డు**
**6 అభ్యర్థి ఫోటో**

**కమిషనర్**
**పురపాలక సంఘ కార్యాలయం**
**వేములవాడ**



## జగిత్యాల గడ్డ నుంచే కాంగ్రెస్ పతనం ఆరంభం...

- కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి): సొంత పార్టీలోనే తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి జగిత్యాల గడ్డ నుంచే పతనం ఆరంభం అవుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గస్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 20న జగిత్యాల జిల్లా కేంద్రంలో కేసీఆర్ బహిరంగ సభ నేపథ్యంలో సభ సక్సెస్‌కు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రెండున్నర ఏండ్ల కాలంలో ఇటు ప్రజల్లో అటు సొంత పార్టీ నేతల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం కోల్పోయారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీకి జగిత్యాల నుంచే పతకం మొదలైనట్లేనని అన్నారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న క్రమంలో జగిత్యాలలో ఈ నెల 20న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు, ఈ సభకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతున్నట్లు చెప్పారు. జీవన్‌రెడ్డి రాకతో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరినట్లు అయిందని, కాంగ్రెస్ పార్టీని జీవన్‌రెడ్డి వీడటంలో ఆ పార్టీలో అంతర్మథనం మొదలైందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ జగిత్యాల కేంద్రంగా నిర్వహించే బహిరంగ సభకు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, ఆ దిశగా ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు....

# భక్తిశ్రద్ధల మధ్య మంద గొల్లల బొమ్మల కొలువు



**గొల్లపెల్లి ఏప్రిల్ 16 ప్రజాజ్యోతి** :గొల్లపెల్లి మండలం భీమ్ రాజ్ పల్లి గ్రామంలో మిన్నంటిన ఆధ్యాత్మిక వేడుకలు యాదవ కుల సంఘం అధ్యక్షులు సింగారపు లచ్చయ్య నివాసం ఆవరణలో ప్రదర్శన గొల్లపల్లి మండలంలోని భీమ్రాజు పల్లి గ్రామంలో గురు వారం భక్తి పారవశ్యంలో మునిగితేలింది గ్రామ యాదవ కుల సంఘం అధ్యక్షులు సింగారపు లచ్చయ్య నివాస గృహంలో మంద గొల్ల కుల గురువు రామస్వామి అత్యంత వైభవంగా నిర్వహించిన మంద గొల్లల బొమ్మల ఆవిష్కరణ కార్యక్రమం గ్రామస్థులను మంత్రముగ్ధులను చేసిందివిరాజిల్లుతున్న పురాతన సంప్రదాయంయాదవ కులస్తుల ఆరాధ్య దైవాలైన గంగాదేవి, మల్లికార్జున స్వామి, బీరప్పల వీరగాథలను ప్రతిబింబించేలా ఈ బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు తరతరాలుగా వస్తున్న ఈ మంద గొల్లల సంప్రదాయం కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాదని అది తమ వంశ వృక్షానికి కుల దైవాల చరిత్రకు సజీవ సాక్ష్యమని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ సందర్భంగా యాదవ కుల సంఘం అధ్యక్షులు సింగారపు లచ్చయ్య మాట్లాడుతూ మాయమైపోతున్న మన ప్రాచీన కళలను సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది మన పూర్వీకుల చరిత్రను దైవ మహిమలను భవిష్యత్ తరాలకు అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని ఆనందం వ్యక్తం చేశారుఈ వేడుకతో భీమ్ రాజ్ పల్లి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలు గాని శ్రీలత ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ, యాదవ సంఘం నాయకులు సింగారపు దొంగయ్య పాల్గొన్నారు

## ఎగ్లస్పూర్ లో ఉపాధి హామీ కూలీలకు
# మజ్జిగ ప్యాకెట్లు అందజేత..

**సర్పంచ్ పసుల పోచయ్యా...**

**కోనరావుపేట, ఏప్రిల్16.(ప్రజాజ్యోతి)**ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేసినట్లు సర్పంచ్ పసుల పోచయ్యా తెలిపారు.గురువారం రోజున కోనరావుపేట మండలం ఎగ్లస్పూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందులో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# కోరుట్లలో గంజాయి అక్రమ రవాణా పై పోలీసుల దాడి

## ముగ్గురు అరెస్ట్



**కోరుట్ల ఏప్రిల్ 16 ప్రజాజ్యోతి**:కోరుట్ల పట్టణంలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఈరోజు నమ్మదగిన సమాచారంతో అప్రమత్తమైన కోరుట్ల పోలీసులు మాదాపూర్ ఎక్స్ రోడ్ వద్ద ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచుల సమక్షంలో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.అదుపులోకి తీసుకున్న వారిలో తునికి రాకేష్ (మోతే గ్రామం, జగిత్యాల రూరల్ మండలం) మరియు మధు (మోతే గ్రామం, జగిత్యాల రూరల్ మండలం) ఉన్నారు. వీరి వద్ద నుండి గంజాయి, రెండు సెల్ ఫోన్లు మరియు ఒక స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల విచారణలో, కోరుట్ల పట్టణానికి చెందిన పూసల వెంకటేష్ అనే వ్యక్తి హైదరాబాద్ నుండి గంజాయిని తెచ్చి వీరికి సరఫరా చేస్తున్నట్లు బయటపడింది. దీంతో వెంటనే పూసల వెంకటేష్‌ను కూడా అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుండి మరికొంత గంజాయి మరియు ఒక సెల్ ఫోన్‌ను సీజ్ చేశారు. మొత్తం ఈ ముగ్గురు నిందితుల వద్ద నుండి సుమారు 65 గ్రాముల గంజాయి (అంచనా విలువ రూ. 2000/), మూడు సెల్ ఫోన్లు మరియు ఒక స్కూటీ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా కోరుట్ల ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ,పట్టణంలో గంజాయి వంటి మత్తు పదార్థాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించము. గంజాయి తాగడం, అమ్మడం, రవాణా చేయడం వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాము. ప్రజలు కూడా ఇటువంటి విషయాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలి అని తెలిపారు.



## శంకరపట్నంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం,

**శంకరపట్నం: ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లాశంకరపట్నం మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం నిర్వహించిన మండల స్థాయి సమావేశం ఉత్సాహంగా జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా గ్రామ సభల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులు పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అలాగే రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి హాజరై మాట్లాడగా, ఎమ్మార్వో సురేఖ, ఎంపీడీవో కృష్ణప్రసాద్, ఎంఈఓ లక్ష్మీనారాయణ, ఎస్సై శేఖర్ రెడ్డి, వైద్యాధికారి డా. శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు. ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# భానుడి భగభగ

## రామడుగు మండలంలో ఎండల కరాళ నృత్యం

- **రహదారులపై నిర్మానుష్య వాతావరణం**
- **అధికారుల అప్రమత్తత కరువు...**
- **అవగాహన లేక ప్రజలు ప్రమాదంలో**
- **కూలీలు, రైతులపై ఎండల దెబ్బ జీవనోపాధి కష్టాల్లో**
- **జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణాలకు ముప్పు**



**రామడుగు, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో ఎండలు రోజు రోజుకు ఉద్ధృతమవుతున్న నేపథ్యంలో రామడుగు మండలంలో భానుడి భగభగ ప్రజల జీవనాన్ని అతలాకుతలం చేస్తోంది. ఈ ఏడాది ఎండ తీవ్రత గత సంవత్సరాలతో పోలిస్తే మరింత ఎక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 8 గంటలకే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపించడం ప్రారంభించగా, మధ్యాహ్నానికి పరిస్థితి మరింత భయానకంగా మారుతోంది.

ఇలాంటి తీవ్రమైన పరిస్థితుల్లో ప్రజలకు ముందస్తు జాగ్రత్తలు తెలియజేయాల్సిన అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని గ్రామాల్లో ఎక్కడా ఎండ తీవ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవడం, గ్రామపంచాయతీ స్థాయిలో ప్రకటనా వాహనాలు లేకపోవడం ప్రజల్లో అవగాహన లోపానికి దారితీస్తోంది. ఫలితంగా చాలామంది వడదెబ్బ ముప్పును తక్కువగా అంచనా వేస్తూ తమ పనుల నిమిత్తం ఎండలో తిరుగుతున్నారు.

వైద్యుల ప్రకారం, అధిక ఉష్ణోగ్రతల కారణంగా శరీరంలో నీరు తగ్గిపోవడం, అలసట, తలనొప్పి, మూర్ఛ వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, కూలీలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయాలు లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది.దినసరి కూలీలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్నం సమయంలో పని చేయలేకపోవడంతో వారి ఆదాయం తగ్గిపోతోంది. కుటుంబాలను పోషించడమే కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నచిన్న వ్యాపారులు కూడా ఎండల కారణంగా కష్టమర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు.

మండలంలోని అనేక గ్రామాల్లో తాగునీటి కొరత కూడా తీవ్రంగా ఉంది. ప్రజలు దూర ప్రాంతాల నుంచి నీరు తెచ్చుకోవాల్సి వస్తోంది. నీడ సదుపాయాలు లేకపోవడంతో బస్ స్టాప్‌లు, రహదారుల వద్ద వేచి ఉండాల్సిన వారు మరింత ఇబ్బందులు పడుతున్నారు.

జాగ్రత్తలు (ప్రజలకు సూచనలు):

మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండాలి

రోజుకు కనీసం 3 నుంచి 4 లీటర్ల వరకు నీరు తాగాలి

ఒఆర్ఎస్, కొబ్బరినీరు, పండ్లరసాలు తీసుకోవాలి

తలకు గుడ్డ, టోపీ లేదా గొడుగు ఉపయోగించాలి

తెల్లటి, తేలికపాటి దుస్తులు ధరించాలి

ఎండలో ఎక్కువసేపు పనిచేయకూడదు

వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.




## ఆదిశంకరాచార్యులజయంతి ఉత్సవాలు

## తేదీ 18 4 2026 నుండి 21 4 2026

**వేములవాడ,ఏప్రిల్,16:ప్రజాజ్యోతి** వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన భీమే శ్వర స్వామి దేవాలయంలో ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా తేదీ 18 4 2026 శనివారం రోజు నుండి 21 4 2026 మంగళవారం రోజు వరకు జయంతి ఉత్సవాలు నిర్వహించబడును ఇట్టి ఉత్సవాల్లో భాగంగా 4 రోజులపాటు శ్రీ శంకరస్వామి వారికి పంచోపనిషత్ ద్వారా అభిషేకము మరియు శంకరభాష్య ము శ్రీ బ్రహ్మసూత్ర భాష్యము శ్రీ శంకర విజయ పురాణ పారాయ ణము ప్రవచనము ఉపదేశ సహస్ర గీతాభ్యాస పారా యణము శంకరాచార్య సహస్ర నామపారాయణంజరుపబడును చివరి రోజున 21 4 2026రోజున మంగళవారం సాయంత్రం సాదశ పూజ వసంతమాధవ పూజ జరు పబడును కావున భక్తులందరూ హాజరు కావలసిందిగా దేవస్థాన అధికారులు తెలియజేశారు



## ప్రజాపాలనతో. పల్లెలు. అభివృద్ధికి బాటలు.

**ప్రత్యేక అధికా రి. ఎంపీడీవో .**

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన. ప్రజా పాలన 99 వ ప్రణాళిక .పల్లెలు అభివృద్ధికి బాటలు వేసిందని. మండల ప్రత్యేక అధికారి శ్రీ మాల. ఎంపీడీవో కలికోట రామ్మోహన చా రీలు అన్నారు .కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో నిరెడ్డి ఫంక్షన్ హాల్ లో .ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక మండల స్థాయి సమావేశాన్ని గురువారం రోజున నిర్వహించారు .99 రోజులు చేసిన పనులను వివరించారు. . తహసిల్దార్ రాముడు. ఎస్సై వెంకటేష్. గోపగోని సారయ్య గౌడ్ .ఎం. ఈ.వో. సిరిమల్ల మహేష్. శ్రీనివాస్. ఏ పీ ఓ. మంజుల ఏపిఎం. లవ కుమార్ డాక్టర్ మహేందర్. . డాక్టర్ సురేష్. . సూపర్డెంట్ శ్రీధర్. రంగు రవి. భాగ్యలక్ష్మి, రామిడి తిరుపతిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేనసదయ. గ్రామ సెక్రటరీలు. మహిళా సంఘాల నాయకు రాళ్లు. సభ్యులు. మాజీ ప్రజా ప్రతినిధు లు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనీ. మాజీ ఎంపీపీ. సర్పంచ్ ప్రారంభం

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .పగడపల్లి గ్రామంలో .ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో .వేపట్టే సిసి రోడ్డు పనిని .మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సర్పంచ్ రమేష్ తో కలిసి గురువారం రోజున ప్రారంభించారు. .ఉప సర్పంచ్ పత్తి శ్రీనివాస్ రెడ్డి .వార్డు సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భరోసా కేంద్రాలు కొండంత అండ

**రాష్ట్ర అడిషనల్ డీజీపీ చారు సిన్హా**



**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 16,ప్రజా-జ్యోతి:**లైంగిక వేధింపులకు గురైన మహిళలు, చిన్నారులకు భరోసా కేంద్రాలు కీలక అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర అడిషనల్ డీజీపీ (సీఐడీ,ఏసీబీ) చారు సిన్హా అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలోని భరోసా కేంద్రాన్ని ఆమె సందర్శించి,సేవలను పరిశీలించారు. కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేసిన ఆమె, బాధితులకు తక్షణ న్యాయ సహాయం,కౌన్సిలింగ్ అందించడంలో జాప్యం లేకుండా పనిచేయాలని సిబ్బందికి సూచించారు.లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా పక్కా ఆధారాలు సేకరించాలని ఆదేశించారు.ఈ కేంద్రం ద్వారా బాధితులకు ఒకే చోట అన్ని సేవలు అందడం అభినందనీయమని పేర్కొన్నారు.అనంతరం కేంద్ర ఆవరణలో మొక్క నాటారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

**రోడ్డు భద్రత తప్పనిసరి...**

రోడ్డు ప్రమాదాల వల్ల యువత ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరమని,భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర అడిషనల్ డీజీపీ చారు సిన్హా సూచించారు. కరీంనగర్‌లో 'అరైవ్ అలైవ్' అవగాహన సదస్సులో పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.డిఫెన్సివ్ డ్రైవింగ్ అవసరాన్ని వివరించిన ఆమె,హెల్మెట్,సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి అని పేర్కొన్నారు.ట్రిపుల్ రైడింగ్,మద్యం సేవించి డ్రైవింగ్,సెల్‌ఫోన్ వినియోగంపై హెచ్చరించారు.సీపీఆర్‌పై ప్రదర్శన,విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.అనంతరం రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించి, హెల్మెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్,వెంకటస్వామి,విజయకుమార్,యాదగిరిస్వామి,వేణుగోపాల్,శ్రీనివాస్,మెడికవర్ ఆసుపత్రి వైద్యులు,ఇన్స్పెక్టర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన కెసిఆర్ కప్ క్రీడలు విజేతలకు బహుమతుల ప్రధానం

**తంగళ్ళపల్లి ఏప్రిల్16 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కేసీఆర్ కప్ క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. తంగళ్ళపల్లి టైగర్స్ 1 జట్టుకు 50,000వేల రూపాయలు, తంగళ్ళపల్లి సూపర్ జెయింట్స్ 2 జట్టుకు 20వేల రూపాయలు నగదు బహుమతులను అందజేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజబింకర్ రాజన్న, పడిగేల రాజు,రమణారెడ్డి, కోడి అంతయ్య,అంకారపు రవీందర్ పాల్గొన్నారు.



## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా

# పట్టణ సభ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది






**వేములవాడ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** పట్టణంలో తేదీ 16042026 రోజున 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు మహాలింగేశ్వరగార్డెన్ లో చైర్మన్ మరియు మున్సిపల్ కమిషనర్ సమక్షంలో పట్టణ సభ కార్యక్ర మము నిర్వహించడం జరిగిం ది .ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభు త్వ పథకాల గురించి చర్చించ డం జరిగింది. చైర్పర్సన్ పు ల్కం రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంప్రవేశపెడుతున్న నూతన పథకాలు 1) అల్పాహారం (ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు 2) ఇందిర కుటుంబ జీవిత బీమా పథకం (రాష్ట్రంలోని కుటుంభాలన్నిటికీ జీవిత బీమా) 3) మధ్యాహ్న భోజనం పథకం ఇంటర్మీడియట్ విద్య వరకు పొడిగింపు) 4) పంటల వైవిధ్యకరణ , ప్రకృతి సేంద్రీయ వ్యవసాయం పథకాల గురించి వారు తెలిపారు. మరియు ఇందిరమ్మ ఇండ్లు , కొత్త రేషన్ కార్డులు , పెన్షన్లు పేద ప్రజలకు చేరేలా కృషి చేస్తానని మరిన్ని కొత్త సంక్షేమ పథకాలు పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అని వారు తెలిపారు. వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ నాయకత్వములో 150 కోట్లతో శ్రీ రాజరాజేశ్వరదేవస్థానం అభివృద్ధిపనులు ,46 కోట్లతో ప్ర ధాన రోడ్డు విస్తరణ పనులు ,4. 20 కోట్లతో రూపాయలతో పట్ట ణములో రోడ్డు మరియు డ్రైనేజి పనులు పట్టణాన్ని అన్ని విధా లుగా అభివృద్ధి చేస్తాము అని చెప్పడం జరిగినది.ICDS ద్వారా పొన్నాల స్వామి గారికి వీల్ చైర్ ఇవ్వడం జరిగిం ది. అయ్యారుపల్లి, పార్వతి పు రం అంగన్వాడీ కేంద్రాలోవాటర్ ప్యూరిఫైడ్ ఇవ్వడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో రెవెన్యూ డివి షనల్ ఆఫీసర్ శ్రీమతి ఆర్.వి రా ధాభాయ్ ,వేములవాడ పట్టణ సి ఐ వీరప్రసాద్ , వైస్ చైర్మన్ నరాల శేఖర్ ,వార్డుకౌన్సిలర్లు,ఇందిరమ్మ కమిటి సభ్యులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## గురువుకు గురుదక్షిణగా ఆర్థిక సహాయం

### సంబోజి శేఖర్ కుటుంబానికి రు. 40,500 అందజేత

**చొప్పదండి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** సీనియర్ పాత్రికేయులు, వీణాదరి విద్యా నికేతన్ స్కూల్లో 200203 సంవత్సరం లో ఉపాధ్యాయునిగా పనిచేసిన సంబోజి శేఖర్ గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గురువుకు గురుదక్షిణగా వీణాదరి విద్యానికేతన్ 200203 పూర్వ విద్యార్థులు పదవ తరగతి బ్యాచ్ రు.40,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమ జీవితాలకు వెలుగు చూపిన దీప స్తంభం జ్ఞానం మాత్రమే కాదు, విలువలు నేర్పిన మహానుభావుడు, హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోయే ఆదర్శ గురువు అని గుర్తు చేసుకున్నారు. ఆయన చూపిన మార్గంలోనే మేము ముందుకు సాగుతామని, ఆయనచేసిన బోధనలు ఎప్పటికీ మా జీవితాలకు మార్గదర్శకం అని అన్నారు. . ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ది గోపికృష్ణ, జితేందర్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక మండల సభ

### హాజరైన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**వేములవాడ,ఏప్రిల్,16:ప్రజాజ్యోతి** :చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద చందుర్తి మండల *ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల సభ గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశం వినిపించారు. *అరైవ్.. అలైవ్* కింద ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు భద్రత నియమాలు వివరించారు. పలు అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వా గార్డ్ నీటి శుద్ధి యంత్రాలు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ డ్రోన్, పలువురు లబ్ధిదారులకు మూడు నెలల సన్నబియ్యం పంపిణీ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల కింద 525 మందికి మంజూరు చేయగా, 98 మంది లబ్దిదారుల ఇండ్లు పూర్తి అయ్యాయని, 427 ఇండ్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ల పథకం ద్వారా 6,688 కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని ఎంపీడీఓ రాధ వివరించారు. కొత్తగా 1,255 కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు అందించామని తెలిపారు. 3,535 మంది రైతులు రైతు రుణమాఫీ పథకం ద్వారా లబ్ధి పొందారని, 10,867 మంది రైతులు రైతు భరోసా పథకం ద్వారా లబ్ధి పొందారని ఎంపీడీఓ పేర్కొన్నారు. 7,064 కుటుంబాలు గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ పొందుతున్నాయని, 10 మంది రైతులు సన్నబియ్యం వడ్లు పండించడం ద్వారా బోనస్ పొందారని వెల్లడించారు. 6,662 మంది చేయూత పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకము ద్వారా 401 స్వయం సహాయక సంఘాలు బ్యాంకు లింకేజీ ద్వారా లబ్ధి పొందాయని, 831 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. 10,119 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు, 1,072 మందికి కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకం ద్వారా లబ్ధి పొందారని వెల్లడించారు కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ భూపతి, ఎంపీఓ ప్రదీప్ కుమార్, వ్యవసాయ అధికారి దుర్గారాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ నిధులతో ముస్తాబాద్ గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంభం

**ముస్తాబాద్, ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీలో ఎంపీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, గౌరవ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో ఈ పనులు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో ముస్తాబాద్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఉప సర్పంచ్ తాళ్ళ విజయ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, బీజేపీ జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, మండల ఉపాధ్యక్షులు చీకోటి మహేష్, పోతుగల్ ఉపసర్పంచ్ కోల కృష్ణా, పున్నం అనిల్ తదితరులు పాల్గొన్నారు.గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అవసరాల పరిష్కారానికి ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ, తమ గ్రామ అభివృద్ధికి ఇది మంచి ముందడుగు అని అభిప్రాయపడ్డారు.



## చలివేంద్రం ప్రారంభం

**జమ్మికుంట,ఏప్రిల్16 ( ప్రజాజ్యోతి ):** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు విశ్వబ్రాహ్మణ ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. గురువారం గాంధీ చెక్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ ఆయాజ్ ప్రారంభించారు. విజయవర్ధన్ ఆర్థిక సహకారం అందించారు. సత్యనారాయణ, డి. లక్ష్మీనారాయణ, లింగంపేట సత్యం, సత్యనారాయణ హాజరయ్యారు. హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు కట్ట నాగభూషణాచారి, సత్యనారాయణ, మామిడోజు సదానంద చారి, వద్దారి సత్యనారాయణ, ఈశ్వరయ్య, భాస్కరాచారి, విజయగిరి శ్రీనివాస్, సూరోజు సత్యనారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నేరస్తుడికి 7 ఏళ్ల జైలు శిక్ష

### ₹5,000 జరిమానా విధించిన పెద్దపల్లి జిల్లా కోర్టు

**సుల్తానాబాద్, ఏప్రిల్ 16: (ప్రజా జ్యోతి)** మండలంలోని తొగర్రాయి గ్రామంలో చోటుచేసుకున్న హత్య కేసులో నేరస్తుడికి పెద్దపల్లి జిల్లా కోర్టు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించింది.వివరాల్లోకి వెళ్తే_ _ _ తొగర్రాయి గ్రామానికి చెందిన క్యాదాసి రాజశేఖర్ ఫిర్యాదు మేరకు, అతని బంధువు క్యాదాసి దేవేందర్ తన వదిన క్యాదాసి వనితను అసభ్యంగా వేధిస్తున్నాడు. ఈ విషయాన్ని వనిత తన తండ్రి క్యాదాసి శంకరయ్యకు తెలియజేయగా, వారు కలిసి సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు దేవేందర్‌పై కేసు నమోదు చేశారు.దీంతో కక్ష పెంచుకున్న దేవేందర్, 2019లో ముందస్తు ప్రణాళిక ప్రకారం 'కేసు రాజీపై మాట్లాడుకుందాం' అంటూ శంకరయ్యను గ్రామ పెద్దల సమక్షంలో పిలిపించాడు. చర్చ జరుగుతున్న సమయంలో అకస్మాత్తుగా బండరాయితో శంకరయ్య తలపై దాడి చేశాడు. తీవ్ర గాయాలతో శంకరయ్యను కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అదే రోజు మృతి చెందాడు.ఈ ఘటనపై సుల్తానాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి, అప్పటి సీఐ మహేందర్ రెడ్డి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం పూర్తి స్థాయి దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేశారు.

ఈ కేసులో నేరం రుజువు చేయడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవి కీలక పాత్ర పోషించారు. సాక్షులను సమర్పించి బలమైన వాదనలు వినిపించారు. సాక్షుల హాజరు, కేసు పురోగతిలో సహకరించిన సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్, కోర్టు సిబ్బంది శ్రీనివాస్, కోటేశ్వరరావు తదితరులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.




## విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**ధర్మారం,ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్ల ప్రిన్సిపల్ అరుణ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందించుకున్నప్పుడే భవిష్యత్తులో స్థిరపడుతారని ప్రిన్సిపాల్ అరుణ తెలిపారు. మల్లాపూర్ గురుకుల విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను గుర్తిస్తూ వారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమాన్ని సుప్రజ,పుష్పలత విజయవంతం చేశారు. .

# అంబేద్కర్ జయంతి సభలో రాజకీయ రగడ

- **అధికారిక కార్యక్రమం రాజకీయ వేదికగా మారిందని కాంగ్రెస్ ఆగ్రహం**
- **సోనియా గాంధీపై వ్యాఖ్యలు వివాదాస్పదం**



**జమ్మికుంట, ఏప్రిల్16( ప్రజాజ్యోతి ) :**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం రాజకీయ సభగా మారిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ చందా రాజు, ఇల్లందకుంట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ దేశిని కోటేశ్వర్, కౌన్సలర్ కుతాడి తిరుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, వాసాల రామస్వామి, జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుదారి రేణుక మాట్లాడుతూ.. సంప్రదాయంగా ప్రతి ఏటా మోత్కులగూడెం చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి సమావేశం నిర్వహించే ఆనవాయితీ ఉన్నప్పటికీ, ఈసారి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ తో పాటు అధికారులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయని వారు ఆరోపించారు. సభలో హాజరైన వక్తలు అంబేద్కర్ ఆలోచనలు, స్ఫూర్తి గురించి మాట్లాడాల్సిన సమయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇతర రాజకీయ అంశాలను ప్రస్తావించడం సరైనది కాదని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ముఖ్యంగా హుజురాబాద్ డంపింగ్ యార్డ్ అంశాన్ని ప్రస్తావించడం ద్వారా సభ ఉద్దేశ్యాన్ని పక్కదారి పట్టించారని పేర్కొన్నారు. సభకు ఆహ్వానించిన గాయకుడు మిట్టపల్లి సురేందర్, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించిన సోనియా గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పాటలు పాడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

అధికారిక కార్యక్రమాల్లో రాజకీయ విమర్శలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, అలాంటి పరిస్థితుల్లో వెంటనే జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. అంబేద్కర్ జయంతి వంటి మహత్తర కార్యక్రమాలను రాజకీయ వేదికలుగా మార్చడం తగదని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. రాజకీయ వేదికగా మార్చిన ఈ సభా ఖర్చులను మున్సిపల్ బడ్జెట్ లో రాయకూడదని డిమాండ్ చేశారు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం తెలిపిన విషయంపై మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ని వివరణ కోరగా తను అధికారికంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా బహిరంగ సభలో అంబేద్కర్ జీవిత ఆశయాలను, ఆయన సన్మార్గాలను నేటి భావి భారత పౌరులకు తెలిసేలా వివరించాలని సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జయంతి వేడుకల్లో భాగంగా వక్తలకు ముందస్తుగానే కేవలం అంబేద్కర్ సంబంధించిన అంశాలను మాత్రమే ప్రస్తావించాలని గాయకులు కూడా అంబేద్కర్ గీతాలు ఆలపించాలని తెలిపినప్పటికీ వారు సభ ప్రాంగణంలో మాట్లాడుతూ వేరే అంశాలను మాట్లాడుతున్నప్పటికీ తను గాడి తప్పుతున్నట్లు వారికి గుర్తు చేసినట్లు తెలిపారు. ప్రముఖ గాయకుడు మిట్టపల్లి సురేందర్ తను జమ్మికుంట తో ఉన్న అనుబంధాన్ని తాను రాసిన పాటల విధానాన్ని తెలుపుతున్న క్రమంలో కాంగ్రెస్ కి వ్యతిరేకంగా మాట్లాడుతున్న క్రమంలో అప్పటికి కలుగజేసుకొని కేవలం అంబేద్కర్ పాటలు పాడాలని గుర్తు చేసినట్లు తెలిపారు.



# పేదల సంక్షేమమే లక్ష్యం

**కొనరావుపేట, ఏప్రిల్.16(ప్రజాజ్యోతి)**పేద ప్రజలకు లబ్ధి చేకూర్చడమే కాకుండా, ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈవో మచ్చ గీత తెలిపారు. కోనరావుపేట మండల కేంద్రంలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మండల సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం, వాటిలో ఉన్న లోపాలను సరిదిద్దడం, కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయడంరైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చి, రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్, వ్యవసాయ, హార్టికల్చర్, స్వశక్తి మహిళా సంఘం తదితర విభాగాల స్టాళ్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. "అరైవ్ లైవ్" కార్యక్రమం కింద రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని, ప్రమాదాలు జరిగితే కుటుంబాలకు కలిగే నష్టాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఎల్లయ్య, ప్రశాంత్ రెడ్డి, వరలక్ష్మి ,పలువురు సర్పంచులు వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు మహిళా సంఘ సభ్యులు అంగన్వాడీ టీచర్స్ అధికారులు పాల్గొన్నారు.

# డ్రైవర్ల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు

**రోడ్డు భద్రత నియమాలు పాటించండి**
**మంథని ఎస్ఐ దేగ రమేష్**

**మంథని, ఏప్రిల్ 16,(ప్రజా జ్యోతి):** డ్రైవర్ల నిర్లక్ష్యంతోనే పలు ప్రమాదాలు జరుగుతున్నాయనిమంథని ఎస్ఐ దేగ రమేష్ అన్నారు. బుధవారంమంథని పోలీసుల ఆధ్వర్యంలో స్కూల్ బస్ డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మంథని ఎస్ఐ దేగ రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి నుంచి వాహనం పై బయలుదేరి పని ముగించుకుని మరల తిరిగి ఎలా అయినా కాదు... ప్రాణాలతో ఇంటికి సురక్షితంగా చేరుకోవాలన్నారు. మీ తోటి వచ్చే ప్రయాణికులను సురక్షితంగా ఇంటికి చేర్చే బాధ్యత అన్నారు. ఇటీవల మంథని లో జరిగిన పలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం డ్రైవర్ల నిర్లక్ష్యమేనని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సెల్‌ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయన్నారు. వాహనదారులు తమ భద్రత కోసం, తమ కుటుంబాల కోసమే ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. పోలీసులు సేకరించిన ప్రమాదాల వివరాలను విశ్లేషించగా, ఎక్కువ ప్రమాదాలకు డ్రైవర్ల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని వెల్లడైందన్నారు. కారు, లారీ, బైక్, ట్రాక్టర్ డ్రైవర్లు సైతం ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ఏఎస్ఐ పి.మల్లయ్య, పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.





# మున్సిపల్ అభివృద్ధే లక్ష్యంగా కార్యాచరణ

### మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్, ఏప్రిల్ 16: (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమం పట్టణ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో ఆమె అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మార్గదర్శకత్వంలో ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అన్ని వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని వివరించారు. రాబోయే రోజుల్లో లక్షల రూపాయల వ్యయంతో మున్సిపాలిటీని మరింత సుందరంగా తీర్చిదిద్దే ప్రణాళికలు అమలులో ఉన్నాయని, సుల్తానాబాద్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ పన్నుల వసూళ్లలో పట్టణం ముందంజలో ఉందని, కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది సమర్థంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న సంక్షేమ పథకాలతో ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో సుల్తానాబాద్ అభివృద్ధిలో ముందంజలో నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు .ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్, ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య, డీఎల్‌పీవో దేవికా దేవి, సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్, సర్పంచులు, కౌన్సిలర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.